



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 29 అక్టోబర్ 2024 5 పేజీలు


రైతుల కిచ్చిన హామీలను

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

- నాగిరెడ్డిపేట్ లో రైతు పోరుయాత్ర
- వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి
- దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి
- ఖరీఫ్ పంట రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి
- ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలి
- జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్

**సూర్య నాగిరెడ్డిపేట్**

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆరోపించారు. సోమవారం నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు పోరు యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతుల ప్రధాన సమస్యల (మిగతా 2లో)





# పేరుకే పెద్ద రైల్వే స్టేషన్

2లో..

- ప్యాసింజర్ రైళ్ళ కంటే గూడ్స్ రైళ్లే పట్టాలపై పరుగులు

**సూర్య మోర్తాడ్..**




ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను

## సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

2లో..

**సూర్య కామారెడ్డి**







## మంత్రి పొంగులేటిని కలిసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సోమవారం రోజున ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కలిశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పూల భోకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)


## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆డిచ్ పల్లి ◆సిరికొండ ◆ధర్పల్లి ◆నిజామాబాద్ ( సౌత్ ) ◆నిజామాబాద్ ( నార్త్ )
◆నిజామాబాద్ రూరల్ ఆర్.సి. ◆నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. ◆ఇందల్వాయి
◆బాల్కొండ మండలం ◆నందిపేట్ ◆వేల్పూర్ ◆బాల్కొండ ఆర్.సి. ◆జక్రాన్‌పల్లి
◆ఎర్గట్ల ◆ముప్కాల్ ◆డొంకోశ్వర్ ◆ఆలూర్ ◆వర్ని ◆రుద్రూర్
◆చందూర్ ◆మోస్రా ◆సలూర ◆పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ మండలం◆మద్నూర్ ◆నిజాంసాగర్
◆పిట్లం ◆నసరుల్లాబాద్ ◆పెద్ద కొడపగల్ ◆డోంగ్లీ ◆మహమ్మద్‌నగర్
◆కామారెడ్డి మండలం ◆దోమకొండ
◆రామారెడ్డి ◆తాడ్వాయి◆పాల్వంచ ◆ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 72070 10600, 98491 10524

# పేరుకే పెద్ద రైల్వే స్టేషన్

**సూర్య మోర్తాడ్..**

నిజామాబాద్, పెద్దపల్లి రైల్వే లైన్‌లో నూతనంగా ఏర్పాటు అయిన రైల్వే స్టేషన్లలో మోర్తాడ్ రైల్వే స్టేషన్ చాలా పెద్ద స్టేషన్‌గా ప్రజలు భావిస్తారు. కాని పేరుకు పెద్ద రైల్వే స్టేషన్ అయినప్పటికీ రైళ్ల రాకపోకల విషయంలో, ప్రయాణికులకు ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మాత్రం మోర్తాడ్ రైల్వే స్టేషన్ అనాదే అని చెప్పవచ్చు. దాదాపు 6 దశాబ్దాల తర్వాత నిజామాబాద్, పెద్దపల్లి రైల్వే మార్గానికి మోక్షం లభించింది. మూడు సంవత్సరాలుగా రైలు రాకపోకలు చురుగ్గానే సాగుతున్నాయి. కానీ ప్యాసింజర్ రైళ్ళ కంటే గూడ్స్ రైళ్లే పట్టాలపై పరుగులు పెడుతున్నాయి. కరీంనగర్ నిజామాబాద్ స్టేషన్ల మధ్య ఉన్న జగిత్యాల్, కోరుట్ల మెట్పల్లి, కమ్మర్పల్లి మోర్తాడ్, పెర్కిట్, ఆర్మూర్ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు ఉన్నప్పటికీ గ్రామానికి దగ్గరగా ప్రజలకు అందుబాటులో సౌకర్యకరంగా ఉన్న ఏకైక స్టేషన్ మోర్తాడ్ అని చెప్పవచ్చు. మోర్తాడు ఆర్టీసీ బస్టాండ్ కు దగ్గరగా ఉండటం, గ్రామానికి సమీపంలో ఉండటంతో ప్రయాణికులకు అత్యుత్తమ సేవలు అందుబాటులోకి వస్తాయని మొదట భావించారు. రైల్వే రవాణా సౌకర్యాలు ప్రారంభమయ్యాక నిజామాబాద్,కరీంనగర్ మధ్య మొట్టమొదటి గా పుష్ పుల్ రైలు ప్రారంభించడం జరిగింది. రైల్వే సేవలు కరీంనగర్ వరకే అయినప్పటికీ సిర్పూర్, కాగజ్ నగర్ వరకు రైలు వెళుతుంది. ఆ తర్వాత నిజామాబాద్, కాచిగూడల మధ్య తిరిగే కాచిగూడ ప్యాసింజర్ రైలు ను కరీంనగర్ వరకు పొడిగించడం జరిగింది. ఈ రెండు రైళ్లు మినహా మిగతావన్నీ గూడ్స్ రైళ్ళే. ఈ మార్గం రైల్వే శాఖకు అధిక ఆదాయాన్ని సమకూరుస్తున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన నిజామాబాద్, పెద్దపల్లి రైల్వే మార్గాన్ని విద్యుద్దీకరణ కూడా చేశారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మోర్తాడ్ రైల్వే స్టేషన్ కు ఎక్కువ స్థలాన్ని కేటాయించారు. అంతేకాకుండా స్టేషన్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. దీన్నిబట్టి మోర్తాడ్ రైల్వే స్టేషన్ కు ఎంత ప్రాధాన్యతను ఇచ్చారో అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా చూసినట్లయితే కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల



నుండి అధిక శాతం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు ఉన్నారు. దీంతోపాటు మహానగరం ముంబాయిలో ఉద్యోగాలు, వ్యాపారాలు, చేసుకునే వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ప్రతి గ్రామం లో నుండి ముంబాయి నగరంలో స్థిరపడ్డ వారు అధిక మొత్తంలో ఉంటారు. అయితే రైల్వే లైన్ ప్రారంభమైనట్లు తెలియగానే ఇటు ముంబాయి నగరంలో స్థిరపడిన వారు అటు గల్ఫ్ దేశాలలో వెళ్లే వారిలో ఎనలేని సంతోషాన్ని నింపింది. రైల్వే సేవలతో పెద్ద ఊరట లభించింది అని భావించారు. జగిత్యాల నుండి ముంబైకి ప్రతిరోజు దాదాపుగా పదుల సంఖ్యలో ప్రైవేటు బస్సులు నడుస్తుంటాయి. దీన్నిబట్టి ఏ మేర రవాణా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రైల్వే లైన్ సేవలు ప్రారంభమయ్యాక కొత్త రైళ్లు వస్తాయని, అందుబాటులో కి ముంబాయి వెళ్లడానికి కొత్తగా రైళ్ళను నడుపుతారని ప్రజలు భావించారు. వీరి అంచనాలకు తగ్గట్టుగా నాలుగు సంవత్సరాల క్రితం ముంబై, నిజామాబాద్ మధ్య తిరిగే రైళ్లను జగిత్యాల్ వరకు పొడిగించారు. అయితే ముంబాయికి వెళ్లే రైలు ఆగే స్టేషన్ల జాబితాలో మోర్తాడ్ కు చోటు దక్కలేదు. దీంతో ఈ ప్రాంత ప్రయాణికులకు తీవ్ర నిరాశే మిగిలింది. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో తాత్కాలికంగా పలు రైళ్ల సేవలను రైల్వే శాఖ నిలిపివేసింది. ఈ జాబితాలో జగిత్యాల, ముంబాయి , రైలు కూడా ఉంది. ఈ మధ్యకాలంలో మళ్లీ రైలు సేవలను పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ప్రస్తుతం ముంబై, దాదర్ వరకు వెళుతున్న రైలు మోర్తాడ్, కమ్మర్పల్లి, స్టేషన్లలో ఆగే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ ప్రాంతం నుండి వెళ్లే ప్రయాణికులు నిజామాబాద్ వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కేవలం దేవగిరి ఎక్స్ ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉంది. నూతనంగా అందుబాటులోకి తెచ్చిన జగిత్యాల్, దాదర్ రైలును మోర్తాడ్ స్టేషన్లో ఆపితే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మిగతా అన్ని రైల్వే స్టేషన్లు గ్రామాలకు దూరంగా ఉండటం వల్ల స్టేషన్ కు చేరుకోవాలంటే ప్రయాణికులకు అదనంగా భారం పడే అవకాశాలు ఉన్నాయి. కేవలం మోర్తాడ్ స్టేషన్ మాత్రమే గ్రామానికి ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో ఉన్నందున వారి వారి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున వారి ప్రయాణం సులువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయమై ఇటు రైల్వే శాఖ అటు ప్రజాప్రతినిధులు దీని విషయంలో దృష్టి పెట్టకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.


**కొత్త రైలు మాటేమిటి...**

ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కొత్త రైలు కూడా ఈ మార్గంలో ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. జగిత్యాల్ - హైదరాబాద్, జగిత్యాల్ - తిరుపతి, జగిత్యాల్ - ముంబాయి, వరకు ప్రతిరోజు రైలు నడిపితే ప్రయాణికులకు మంచి వెసులుబాటు గా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గూడ్స్ రైళ్లు అధికంగా ప్రయాణిస్తున్న ఈ మార్గంలో రైల్వే శాఖకు మంచి ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. ఇలాంటి తరుణంలో ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా ఎక్కువగా ఈ మార్గంలో నడిపినట్లైతే అత్యంత సౌకర్యాలతో పాటు రైల్వే శాఖకు మంచి ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. ముంబాయి జగిత్యాల్ రైలును మోర్తాడ్ స్టేషన్లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మార్గంలో కొత్త రైళ్ల ను ప్రారంభించాలని ఇప్పటి నుండి ప్రజాప్రతినిధులు దీని విషయం పై దృష్టి పెట్టి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని కోరుతున్నారు. అయితే ఈ విధంగా ముందుకెళితే రైల్వే స్టేషన్లలో రద్దీ పెరిగి రైల్వే శాఖకు ఆదాయం సమకూరుతుంది. వచ్చే రైల్వే బడ్జెట్ లో నైనా కరీంనగర్ మధ్య కొత్త రైళ్లను నడిపే విధంగా ప్రతిపాదనలు పంపాలని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

# రైతుల కిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతు పోరు యాత్రను నిర్వహించారు. ఈ రైతు పోరు యాత్రలో పాల్గొన్న మాజీ ఎం పీ బీబీ పాటిల్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లోనూ , రైతు భరోసా ఇవ్వడంలోనూ, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. సన్న రకం ధాన్యంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి కూడా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందజేయాలని ఆయన కోరారు. రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరి కోతలు ప్రారంభమై నెల రోజులవుతోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా, కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు మాత్రం ఇంత వరకు జరగడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి రైతులకు ఇబ్బందులు ఎదురైయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.రైతులకు ఏ సమస్య వచ్చినా బీజేపీ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రైతుల పక్షాన నిలబడి రైతుల కోసం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా ర్యాలీ గా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు. రైతు పోరు యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై మల్లారెడ్డి గట్టి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, జిల్లా బీజేపీ నాయకులు రాజ్ మోహన్ రెడ్డి, హన్మండ్లు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి రాజు, దేవి సింగ్,మండల బీజేపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య కామారెడ్డి**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ఆశీష్ సంగ్వన్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులు వారి సమస్యలపై రుణమాఫీ, భూ సమస్యలు, తదితర సమస్యలపై ఈ రోజు (64 ) అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవిన్యూ 27, వ్యవసాయ శాఖ 9, పౌరసరఫరాలు 1, విద్యాశాఖ 1, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ 3, జిల్లా పంచాయతీ 10, రోడ్లు భవనాలు 1, విద్యుత్ శాఖ 1, మున్సిపల్ 7, జిల్లా గ్రామీణాభివృద్ది 1, సర్వే ల్యాండ్ రికార్డు 2, జిల్లా సంక్షేమ అధికారి 1 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, వాటికి సమాధానాలు ఆయా అర్జీదారునికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గత వారం వరకు 18,360 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి 17,752 అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించారని, 608 పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి సురేందర్, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

*(మొదటి పేజీ తరువాయి)*

ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన గుర్తు చేశారు దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థి సంపూర్ణ అభివృద్ధి సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్నతెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో సోమవారం వచ్చేనెల 8వ తేదీ 9వ తేదీ రోజుల రెండు రోజులపాటు హైదరాబాద్ జేఎన్టీయూ లో నిర్వహించనున్న కార్యశాల కరపత్రాలను తెలంగాణ విశ్వవిద్యాలయ కన్వీనర్ గౌతం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నామని, అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, బాధ్యతాయుతమైన పౌరుడిని తీర్చిదిద్దడానికి సనాతన కాలము నుండి ఆధునిక కాలం వరకు జరుగుతున్న మార్పులను, సమ్మిళితమైన అభివృద్ధిలో దేశ పాత్ర వంటి అనేక అంశాలపై సదస్సులో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ పరిశోధన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిజ్ఞ, డా.మోహన్ బాబు, డా.లలిత,డా.హరిత,డాక్టర్ సబిత, డా.అంజయ్య,డాక్టర్ యాలాద్రి, శ్రీకాంత్,డా.నారాయణ,వైశాలి,డా. శ్రీమాత, రమాదేవి,డా.ఇంద్రకరణ్ రెడ్డి,కనకయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్ దక్షిణ ప్రాంగణ పరిశోధన విద్యార్థులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ బందు సంపూర్ణం.. ప్రశాంతం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బజరంగ్ దళ్, హిందూ సంఘాలు సోమవారం పట్టణ బందుకు పిలుపునివ్వడంతో వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులు స్వచ్ఛందంగా తమ షాపులను మూసివేశారు. దీంతో ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అంతకుముందు బజరంగ్దళ్, హిందూ సంఘాల నాయకులు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయించారు. ఈ సందర్భంగా స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద హిందూ దేవాలయాలపై దాడులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచి పోయాయి. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘ ప్రతినిధులు బందుకు స్వచ్ఛందంగా సహకరించిన వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ ఇన్చార్జ్ చైర్మన్‌గా మద్ది స్వామి ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**

గత మూడు నెలలుగా టీవీ సీరియల్ లాగా కొనసాగుతున్న మండలంలోని బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పదవి సస్పెన్స్ త్రిల్లర్ ను తలపిస్తుంది. సొసైటీ చైర్మన్ గా ఉన్న లింగాల కృష్ణ గౌడ్ పార్టీ పిరియాయించడంతో సొసైటీ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానానికి నోటీసు లు జారీ చేశారు. ఇంతలో కోర్టు నుండి స్టే తెచ్చుకున్న కృష్ణ గౌడ్ ను కాచాపూర్ సొసైటీకి, మల్లారెడ్డిని బస్వాపూర్ సొసైటీకి ఇంచార్జ్ పర్సన్ లుగా ప్రభుత్వం నియమించడంతో, గత పది రోజుల క్రితం ఇంచార్జ్ పర్సన్ లు గా మల్లారెడ్డి అట్టహాసంగా బాధ్యతలు చేపట్టారు. దీంతో సొసైటీ వైస్ చైర్మన్ మద్ది స్వామి, సొసైటీ డైరెక్టర్లు హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్ట్ ధర్మాసనం సొసైటీలకు ఇంచార్జ్ పర్సన్ లను నియామకం చెల్లదని తీర్పునివ్వడంతో తిరిగి కథ అడ్డం తిరిగింది. గతంలో ఎన్నుకోబడ్డ వారే సొసైటీ పాలకవర్గ సభ్యులుగా ఉండాలని తీర్పునివ్వడంతో, సొసైటీ ఉపాధ్యక్షుడు మద్ది స్వామి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.



దీంతో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలినట్లు అయింది. సొసైటీ విషయంలో కొనసాగుతున్న పరిణామాలను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ లు సీరియస్ గా తీసుకోవడంతో మూడు నెలల నుండి సొసైటీ చుట్టూ రాజకీయ వాతావరణం అలుముకుంది. మొత్తానికి మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తన ప్రత్యర్థి పై చేయి సాధించాడని, మండల బిఆర్ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మద్ది స్వామి పదవి బాధ్యతల స్వీకారానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ బూమ్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్, బిక్కనూర్ మాజీ సర్పంచ్ తునికి వేణు, బస్వాపూర్ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ బిక్షపతి, పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, పోతిరెడ్డి, బైండ్ల మురళి, సాయ గౌడ్, సరస్వతి ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు తరలివచ్చి మద్ది స్వామిని ఘనంగా సన్మానించారు.



## టీపీటీఎఫ్ నాయకుల వినతి

**-రాజంపేట ఎమ్మార్వోకు ఉద్యోగుల డీఏ సమస్యలపై వినతి పత్రం**

**సూర్య రాజంపేట**



రాజంపేటలోని ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు తమకు సంబంధించిన డీఏ (డియర్‌నెస్ అలవెన్స్) సమస్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, టీపీటీఎఫ్ (తెలంగాణ పాఠశాల ఉపాధ్యాయ ఫెడరేషన్) రాజంపేట మండలాధ్యక్షుడు సంతోష్, తమ డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలంటూ ఎమ్మార్వో అనిల్‌కు వినతి పత్రం అందజేశారు.సంతోష్ మాట్లాడుతూ, ఉద్యోగులకు ఐదు డీఏలు బకాయి ఉండగా, కేవలం ఒక డీఏ మాత్రమే చెల్లిస్తామని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించడం అన్యాయమని అన్నారు. ఈ నిర్ణయం ఉపాధ్యాయులు, ఉద్యోగుల్లో తీవ్ర నిరాశను కలిగిస్తోందని, ఉద్యోగులు వారి కుటుంబ పోషణలో సతమతమవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారుతిరావ్, జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి, రాఘవరెడ్డి. దత్తాచారి, భాస్కర్ పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లో....

**- హెచ్ఐవి నియంత్రణపై కలాజాత బృందం అవగాహన**

**సూర్య కామారెడ్డి**

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి మాచారెడ్డీ మండలం లోని భవానిపేట్ , పాల్వంచ మండలం కేంద్రంలో ని జడ్ పై హెచ్ ఎస్, ప్రైమర్ స్కూల్ లో ఎయిడ్స్ నియంత్రణ పై కళాజాత బృందం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నందిని కళా బృందం టీమ్ లీడర్ సవిత పోచారం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఏం సుధాకర్ సూచనల మేరకు హెచ్ ఐ వి నియంత్రణ పై అవగాన సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. హెచ్ ఐ వి వ్యాధి గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాటల ద్వారా వివరించారు.ప్రధానంగా యువత ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన ఉండాలని చెప్పారు. మన చేతుల్లో నే మన ఆరోగ్యం ఉందని యువతకు హితవు చెప్పారు. ఇయిడ్స్ వ్యాధి, కాండో మ్ ఆవశ్యకత తదితర అంశాల గురించి పాటల ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ సవిత పోచారం తో పాటు, సభ్యులు శ్రీకాంత్, నవీన్,సంతోష్, హెచ్ ఎమ్, వైద్య బృందం ఏ ఎం లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరాన్ని రైతులు ఉపయోగించుకోవాలి

**- పశు వైద్యాధికారి హనా జోనస్**

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో సోమవారం పశువైద్య శిబి రం నిర్వహించినట్లు పశు వైద్య అధి కారి హనా జోనస్ తెలిపారు. గ్రామం లోని 300 గేదెలకు 50 ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు.పశువుల వ్యాది నివారణ కోసం రైతులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పసి వైద్య శిబిరాన్ని రైతులు ఉపయోగించు కోవాలని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిం దన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య నాయకులు రవి,గోపాల్ మిత్రులు ఎజాస్,వెంకట్,మల్లేష్,రైతులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**- దళారులను నమ్మొద్దు**

**- సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో కొక్కొండ ,సోమార్పేట్ , లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమా వారం ప్రారంభించారు. రైతుల కోరిక మేరకు కొక్కొండ, సోమార్పేట్, సాతొల్లి, గ్రామాలకు నూతన వరి కొనుగోలు కేంద్రాల ను మంజూరు చేయించి సోమవారం కొక్కొండ సోమార్పేట్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం, గ్రామ రైతులు సొసైటీ పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సన్మానం చేసి స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన గ్రేడ్ ఏ మద్దతు ధర 2320- గ్రేడ్ బి 2300, గా ఉందనీ కావున రైతులు దళారుల చేతిలో మోసపోకుండా సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు రైతులకు తగిన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎంగళ బాలరాజు ,పార్దే నారాయణ, మర్రి సూర్యప్రకాష్ , కార్యదర్శి విశ్వనాద్ ,గ్రామ రైతులు తాజా మాజీ సర్పంచులు మండల అధ్యక్షులు కురుమ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఆలూర్‌లో బౌద్ధ జ్ఞాన దీపావళి జరుపుకోవాలి

**సూర్య ఆర్మూర్.**



ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలూరు గ్రామంలో అక్టోబర్ 31 న బౌద్ధ జ్ఞాన దీపావళి జరుపుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇత్వార్ పేట్ లింగన్న అన్నారు. సోమవారం ఆలూరు గ్రామంలో బుద్ధ విహార్ నిర్మాణ పనులను పరిశీలించడానికి ముంబై అంబేద్కర్ నేత మూల్ నివాసి మాలాజీ, పూరి భీమ్రావు, జిల్లా నాయకులు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ఆరు సంవత్సరాల జ్ఞాన అన్వేషణ నుంచి స్వరాజ్యమైన కపిలవస్తుకు తిరిగివస్తు కార్తీక పౌర్ణమి రోజు ప్రజలు దీపాలు వెలిగించి బుద్ధుడికి ఘన స్వాగతం పలికారని అన్నారు. దీనిని పురస్కరించుకొని బౌద్ధ దీపావళి అంటూ ప్రపంచ బుద్ధిష్ట్ ప్రజలు ఉత్సవం జరుపుకున్న రీతిగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. ఈ ఉత్సవ కార్యక్రమాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలతో పాటు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోత ప్రమాదాలు పరిష్కారాలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రం లో ప్రస్తుతం రైతులు తమ పంట ఉత్పత్తులను రోడ్లపై ఆరబోస్తున్న పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో చాలా సాధారణం. రోడ్లపై వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న వంటి పంటలు ఆరబోస్తూ ఉంటే, దానివల్ల కొన్ని ప్రమాదాలు కూడా చోటు చేసుకోవచ్చు. రోడ్లు సాధారణ వాహన రాకపోకలకు మాత్రమే కాకుండా, అత్యవసర సేవలకు కూడా ముఖ్యమైన మార్గాలుగా పనిచేస్తున్నాయి.రైతులు పంటను ధాన్యం నిల్వచేసే గిడ్డంగుల గమ్యం చేరవే యడానికి రోడ్లను వినియోగిస్తున్నారు, అయితే ఈ విధానంతో ప్రమాదాల పట్ల ఒక అప్రమత్తత అవసరం. ఉదాహరణకు, రాత్రి సమయంలో ఆరబోసిన పంటలను కుప్పలుగా రోడ్లపై ఉంచితే వాహనదారులకు అవి సరిగా కనిపించక, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది..

## అర్హులైన పేద వారికే ప్రభుత్వ పథకాలు

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి**

**సూర్య, మాక్లూర్**



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి మాట్లాడుతూ అర్హులైన పేద వారికే ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తానని అన్నారు.3500 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు.రాజకీయాలు పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం పాటు పడలని సూచించారు.పార్టీలకు అతీతంగా ఆర్మూర్ ను అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాయ్ సింగ్,మండల ప్రత్యేక అధికారి ముత్తేన్న,తహశీల్దార్ ఆకుల శేఖర్,డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి,ఎంపిఓ శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,రఫీక్ పాషా,బీజేపి నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలో వెంకటాపూర్ గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు నేడు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం స్థానిక ఉపసర్పంచ్ శివప్రసాద్ బదిలీ అయిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు అనంతరం ఉప సర్పంచ్ శివప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పిల్లలకు విద్యను అందించి తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నేడు బదిలీపై వెళ్తున్న వారిని విద్యార్థుల తల్లిదండ్రులు కంట తదిపెట్టారు పాఠశాలలో చదివే పిల్లలకు విద్య బుద్ధులు,మంచి నడవడిక దిశా నిర్దేశం చేసిన ఉపాధ్యాయుల సేవకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్రృమంలో ఉపాధ్యాయుడు కిషన్, సృజన, గ్రామ యువకులు మహేందర్ శ్యామ్ శ్రీకాంత్ ప్రకాష్ మనోహర్ గ్రామస్తులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, బాల్యవివాహాలు, మానసిక ఆరోగ్యంపై అవగాహన

**సూర్య, సదాశివనగర్**

ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల మహిళ సమాఖ్యా సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు(మోసాలు), బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం అంశాల పై సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి మాట్లాడుతూ.. ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళు న్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి



జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు సైబర్ నేరం వల్ల మోసపోయాను అని తెలిస్తే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయడం లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో కూడా ఫిర్యాదు చేయవచ్చు వెంటనే ఫిర్యాదు చేయడం వల్ల పోయిన డబ్బును తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మనిషికి ఆరోగ్యం చాల ముఖ్యమైనది మొదటిది శారీరక, రెండవది మానసిక ఆరోగ్యం, మూడవది సామాజిక ఆరోగ్యం శరీరంలో అవయవాలు అన్ని సక్రమంగా వాటి పని అవి చేసుకుంటూ ఉంటే శారీరకంగా ఆరోగ్యంగా, కానీ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నది కొలమానం ఒత్తిడి లేకుండా, చిన్న చిన్న విషయాలకు కోపగించుకోవడం, పని భారం మరియు పని చేస్తున్న సమయంలో సమయానికి పని కాకుంటే అధికారులు కొప్పడతారని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి ఒంటరిగా ఉండడం,విద్యార్థులు చదువులో వెనకబడటం, పరీక్షల్లో తప్పడం ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు చేయడం మానసికంగా ఆరోగ్యంగలేని కారణంగా ఇలాంటివి ఉన్నప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలి లేదా టెలి మానస్ సేవలు ఉచిత కాల్ సదుపాయం 14416, సామాజిక ఆరోగ్యం ఇరుగు పొరుగు వారు ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తే మనం కూడా అలలనే జీవిస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఏ పి. డి మురళీ కృష్ణ, డి పి యమ్. కే సుధాకర్, రవీందర్ రావు,వకుళ ఏపీఎం రాజారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు శోభ, సంస్థ ప్రతినిధులు విఠల్ రావు,వివిధ గ్రామాల అధ్యక్షులు, సి సిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు

**- ఎస్సై అరుణ్ లింగంపేట్**

**సూర్య, లింగంపేట్**



ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తూ ట్రాక్టర్లు సీజ్ చేయడం జరుగుతుందని లింగంపేట్ ఎస్సై అరుణ్ ఇసుక అక్రమన దారులకు హెచ్చరిం చారు.సోమవారం లింగంపేట్ మండలంలోని ఐలా పూర్ గ్రామానికి చెందిన నాగయల ఆనంద్ ఎలాంటి అనుమతులు లేకుండా ఐలాపూర్ శివారులో గల పాములవాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేయడంతో పోలీస్ సిబ్బందితో వెళ్లి అతనిని పట్టుకుని కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు తప్పవన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతి

**సూర్య, ఎల్లారెడ్డి**



నిజాంసాగర్ మండలం లోని నర్వ గ్రామానికి చెందిన నీరుడి సతీష్ 38 గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు నీరుడి సతీష్ తన భార్య పిల్లలతో ఈ నెల 27 న ఎల్లారెడ్డి మండలం లోని దావల్ మల్కాపల్లి ఐన తన అత్తగారింటికి వచ్చి అక్కడ రాత్రి తిని పడుకున్న తర్వాత ఉదయం సతీష్ భార్య పుష్ప లేచి చూసేసరికి తన భర్త కనిపించకపోవడంతో గ్రామంలో చుట్టుపక్కల వెతికి చూడగా గ్రామంలోని మమ్మాయి రవీందర్ పొలంలో గల చింత చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని మృతుడి తండ్రి అయిన నిరుడి సంగయ్య తన కొడుకు గత కొన్ని రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడుతూ అది తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినాడని అతని ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంతోపాటు ,ఠానాకలాన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ పోల మల్కా రెడ్డి అధ్యక్షతన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు దళారుల నుండి నష్టపోకుండా సొసైటీకి విక్రయించాలని, రాళ్ళు, రప్పలు తాలు లేకుండా నాణ్యమైన వడ్లను గ్రహించి, గ్రేడ్ ఏ రకానికి 2320, కామన్ ధర 2300 మద్దతు ధర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సిద్దిరామేశ్వర్, బోధన్ సహకార సంఘం డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్,సొసైటీ కార్యదర్శి రాజారామ్,సొసైటీ డైరెక్టర్లు కమలాకర్ రెడ్డి, ప్రభాకర్,,మాజీ ఎంపిటిసి ఆకుల సురేష్, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య, బాన్సువాడ**



ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1, డీఎస్సీ తదితర ఉద్యోగాల్లో ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హులైన దళితులకు రూ. 12 లక్షలు ఇవ్వాలన్నారు. దళితులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు కంది పోచిరాం, వృషగం భూమయ్య, సాయిలు, మైపాల్, మారుతి, శ్రీకాంత్ రాములు, వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా వాసికి హైదరాబాదులో సత్కారం

**సూర్య, సదాశివనగర్**



భారతీయ కళాసంస్కృతి 8వ అన్యువల్ ఈవెంట్ హైదరాబాద్‌లోని ఫీనిక్స్ అరేనా (మాదాపూర్) లో ఘనం గా నిర్వహించారు. డ్యాన్స్, ఆర్ట్స్, నృత్యం, సంగీతం లో రాష్ట్రస్థాయిలో డిస్టింక్షన్ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన బొల్లిపల్లి దీపిక పేరిణి నృత్యంలో డిస్టింక్షన్ సాధించినందుకు, మెమెంటో, చెక్ ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తాను రాష్ట్రస్థాయిలో రాణించినట్లు పేర్కొన్నారు. రాబోయే తరాలకు తెలంగాణ పేరిణి నృత్యం నేర్పిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## స్మశాన వాటిక పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో పెండింగ్ లో ఉన్న స్మశాన వాటిక పనులను త్వరగా పూర్తి చేయాలని పురపాలక చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు ఆయన . స్థానిక మాజీ వైస్ ఎంపిపి నును గొండ శ్రీనివాస్, ఏ ఈ వినోద్ తో కలిసి స్మశాన వాటిక పనులను పరిశీలించారు. ఎల్లారెడ్డి పట్టణంలో 1406 సర్వే నంబర్ లో 2 ఎకరాల స్థలంలో 2 కోట్ల వ్యయంతో స్మశాన వాటిక పనులు స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొన్ని కులసంఘలకు, ప్రత్యేక స్థలాలు ఉండగా.మిగితా వారికి స్మశాన వాటికలు, లేక పోవడంతో ,చెరువుల వద్ద శిఖం భూముల వద్ద, దహన సంస్కారాలు జరుగుతున్నాయని అందరికీ అందుబాటులో ఉండే విధంగా రెండు ఎకరాల విస్తీర్ణంలో స్మశాన వాటిక ను పట్టణ ప్రజల సౌకర్యాలకు అను గుణంగా పనులు కొనసాగుతున్నాయి.అని అన్నారు , స్మశాన వాటికలో రెండు షెడ్డులు, దహన సంస్కారాలు వీక్షించడానికి గ్యాలరీ, దింపుడు కళ్ళెం కు ప్రత్యేక షెడ్డు, స్నానపు గదుల నిర్మాణం, జరుగుతున్నాయని తెలిపారు, గత కొంత కాలంగా పనులు నిలిచి పోవడంతో, పురపాలక చైర్మన్ పద్మ శ్రీకాంత్ అధ్వర్యంలో బృందం ప్రత్యేకంగా పరిశీలించినట్లు తెలిపారు స్మశాన వాటిక కు వెళ్ళే దారి ఇంక నిర్మాణం కు నోచుకోలేదు, గ్రీనరీ , ఇతర పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయా లని ఏ ఈ వినోద్ కు చైర్మన్ ఆదేశించారు. పనులు పూర్తి అయిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా ప్రారంభం చేయిస్తామని తెలిపారు. అయన వెంట కౌన్సిలర్ నీలకంఠం, గాదె తిరుపతి, మంచిర్యాల విద్యాసాగర్, పోచయ్య, మున్సిపల్ సిబ్బంది సంతోష్ పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన విద్యార్థులు

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ లోని ప్రైవేట్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడెక్కారు. స్కాలర్షిప్ల కోసం ప్రధాన రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలు నుండి పెండింగులో ఉన్న బకాయిలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. నిరసనకారులను అరెస్ట్ చేస్తున్న క్రమంలో పోలీసులకు విద్యార్థులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ విద్యార్థులకు నచ్చిజెప్పి నిరసనను సద్దుమణిగించారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదాం

**-మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశా నుసారం మండల కాంగ్రెస్ పార్టీ కమి టీ, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు సోమ వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు శ్రీధర్ గౌడ్, ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ. .స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్లు, ఎంపీటీసీలను గెలిపిస్తేనే గ్రామాలు మరింత పురోగతి సాధిస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరిచి స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందేలా కోఆర్డినే షన్ కమిటీ గ్రామాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్రా రెడ్డి, సీనియర్ నాయ కులు గడ్డం బాల్రెడ్డి, శివ కుమార్, గంపల వెంకయ్య, కృష్ణారెడ్డి, సుధాకర్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



గుర్తుతెలియని పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన వడ్లర్తి రత్నయ్య (44) గత మూడు సంవత్సరాల నుండి ఏ పని చేయడం చేతకాక ఇంటి వద్దనే ఉంటూ పని చేయకపోవడంతో తనలో తాను బాధపడుతూ ఉండేవాడని భార్య పద్మ తెలిపారు. ఈనెల 26 న భార్య పద్మ కూలి పనికి వెళ్లి తిరిగి వచ్చేసరికి సాయంత్రం ఇంటి అరుగుపై పడుకొని మూలుక్కుంటూ ఉన్నాడు.రత్నయ్యకు పని చేతగాక జీవితంపై విరక్తి చెందడంతో ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఉండని 27 న చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# బీసీ కమిషన్ కు కుల సంఘాలు సమస్యలను విన్నవించాలి

**సూర్య, నిజామాబాద్**

బిసి కమీషన్ జిల్లా పర్యటన సందర్భంగా బిసి సంఘాలు డిమాండ్ల పరిష్కరానికి వినతి పత్రాలు అందజేయాలనీ బిసి సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి నిజామాబాద్ నగరంలోని నూతన కలెక్టరేట్ భవనంలో బీసీ కమిషన్ సభ్యులు బిసి కులస్తులను కలవనున్నారని, ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులకు ప్రతి బీసీ కుల నాయకులు కలిసి తమ తమ సమస్యలను డిమాండ్లను విన్నవించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ తెలియజేశారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం




నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిగతులను రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాలు తమ డిమాండ్లను సమస్యలను వినతి పత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ కమిషన్ చేసే పర్యటన అత్యంత కీలకమైనదని, పర్యటన ద్వారానే బీసీ కులగణన జరిగి స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు మనమెంతో మనకు అంత వాటా రానున్నదని అన్నారు. బిసి లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు రావాలంటే బీసీ కమిషన్కు సమస్యలను మన డిమాండ్లను తెలుపుకోవాలని నరాల సుధాకర్ అన్నారు. పర్యటనలో బీసీ మేధావులు ఉద్యోగులు, విద్యార్థులు, యువజన, మహిళ నాయకులు పాల్గొని సమస్యలను పత్రాలు రాసుకొని ఆరు జిరాక్స్ సెట్లను తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కరిపే రవిందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, రంగన్న, చంద్రకాంత్, సంజీవి, సాయి బసవ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఏడు గంధం చెట్ల చోరీ

**- 1,50,000 విలువ గల చెట్ల అపహరణ**

**- కట్టే కోత మిషన్ తెచ్చి చెట్లను కోసి చోరీ చేసిన దుండగులు**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో గంధం చెట్ల ను మిషన్ తో కటింగ్ చేసుకుని చోరీ చేసిన సంఘటన కలకలం సృష్టిస్తుంది. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు ఆకిటి శ్రీకాంత్ రెడ్డి తన వ్యవసాయ బావి గేట్లపై నాలుగు సంవత్సరాల క్రితం 10 గంధం మొక్కలను నాటాడు. అవి ఏపుగా పెరుగుతున్నాయి. వాటికి ప్రతిరోజు రాత్రి కాపలాగా ఉంటున్నారు. ఆదివారం రాత్రి కాపాలగా ఎవరు లేకపోవడంతో గుర్తు తెలియని దుండగులు కటింగ్ మిషన్ తీసుకువచ్చి ఏడు చెట్లను మిషన్తో కోసుకొని వెళ్లిపోయినట్లు బాధితుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సుమారు లక్ష50 వేల విలువ గల గంధం చెట్లను చోరీ చేసిన దుండగులను పట్టుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానికంగా ఉన్న సామిల్ యజమానుల పని అయి ఉంటుందని ఆ రైతు భావిస్తున్నాడు . దూరం నుంచి వచ్చి ఈ పని చేయలేరని స్థానికంగా ఉన్న వారి పని అయి ఉంటుందని రైతు తెలిపారు.

## ఆన్లైన్లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలి

**సూర్య రెంజల్**



అంగన్వాడి కేంద్ర పరిధిలోని వివరాలను అన్నిటిని కూడా ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రతినెల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని గర్భిణీ, బాలింతల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే వారికి వచ్చే పోషకాహారాన్ని అందించ ాడానికి సులువుగా ఉంటుందన్నారు. అంగన్వాడి చిన్నారులకు బరువు కొలతలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అంగన్వాడికి సంబంధించిన వివరాలను అన్నిటిని కూడా ఆన్లైన్లో నమోదు చేస్తూ రికార్డులను కూడా రాయాలని, అధికారుల పర్యవేక్షణలో సమయంలో పొరపాట్లు రాకుండా అంగన్వాడి కార్యకర్తలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## అల్ఫాతరం మీద గణిత శాస్త్రం పై వర్క్షాప్

**సూర్య సదాశివనగర్**



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో "ఆల్ఫా తరం మీద గణిత శాస్త్రం ప్రభావం" అనే అంశంపై వర్క్షాప్ నిర్వహించారు . సదాశివనగర్ మండలంలోని మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు వివిధ కార్యక్రమాలలో అద్భుతమైన విజయాలను సాధించారు. గణితం ఈజీ ట్రిక్స్ అనే పోటీలో ప్రథమ బహుమతి ని ఎమ్. ఎస్. డి. ఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న నిఖిత, క్విజ్ పోటీ లో ద్వితీయ బహుమతిని జ్యోతి, ప్రవళిక ఎమ్. ఎస్. డి. ఎస్ మూడవ సంవత్సరం, అర్చన, గౌతమి, ఎమ్. పి. సి. ఎస్ మూడవ సంవత్సరం, ఆకాంక్ష, భాగ్యలత ఎమ్. ఎస్ డి. ఎస్ రెండవ సంవత్సరం, అనే విద్యార్థులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఆర్. ఉదయిని,అకాడమిక్ కో ఆర్డినేటర్ కే. వనజ,గణిత శాస్త్ర విభాగాధిపతి కే. శ్రీలత, అధ్యాపకురాలు జి. వనజ మరియు సాంఖ్యక శాస్త్ర అధ్యాపకులు ఎమ్. సుజాత, అఖిల లు విద్యార్థులను అభినందించారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి

**- జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి సూర్య**



లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణలపై విచారణ కొనసాగుతున్నదని, ఈ నెల 25 న అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల సీజ్ చేసిన వాటిపై కోర్టులో కేసు నమోదు చేయడం జరుతున్నదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం రోజున తన కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో అవగాహన వస్తే తప్ప నిర్ధారణ పరీక్షల కట్టడి చేయలేమని అభిప్రాయపడ్డారు. శాఖాపరమైన చర్యలు చేపట్టడంలో ఎలాంటి లోపం లేదని అన్నారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల సీజ్ కు సంబంధించిన విషయాలను మీడియాకు తెలియజేసారు. ఇట్టి సంఘటనపై కోర్టు లో ఫైల్ సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. దోషులకు %ూజ ధూచీణు% చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర %ూజ ఒ ూచీణు% కార్యక్రమం అధికారిణి డాక్టర్ సుమిత్ర నాయర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ప్రభుదయా కిరణ్ , పట్టణ సీఐ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అనీమియా వ్యాధిగ్రస్తురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కుప్రియాల్ గ్రామానికి చెందిన పోచవ్వ (70) వృద్ధురాలు అనీమియా వ్యాధితో బాధపడుతుం డడంతో వారి కుటుంబ సభ్యులు ఓ పాజిటివ్ రక్తం కావాలని సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త రాకేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని కేబీసీ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జీవన్ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

## రాజంపేట మండలంలో ప్రజావాణి కార్యక్రమం

**- సమస్యల పరిష్కారానికి పట్టణ ప్రజలకు సత్వర సదుపాయం**

**రాజంపేట సూర్య**




రాజంపేట మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి పరిష్కార మార్గాలను చర్చించే అవకాశం లభిస్తుంది. ఇందులో మండలంలోని ప్రధాన అధికారులు హాజరయ్యారు, తద్వారా స్థానిక ప్రజలకు సమస్యలను వేగంగా పరిష్కరించే అవకాశం కల్పించబడింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్ , మండల అభివృద్ధి అధికారి రాజేష్ , ఎంపీ ఓ రఘురాం , మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు , ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి రాధా , మిషన్ భగీరథ ఏఈ రజిత , సేర్ఫ్ ఏపీ ఎం సాయిలు , ఎక్సైజ్, ఆరోగ్య శాఖ, ఇరిగేషన్ శాఖ, సంబంధిత అధికారులైన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదు ఇద్దామని వెళ్తే కించపరిచిన జిల్లా కలెక్టర్

**- కలెక్టరేట్ డోర్ కు వినతి పత్రం**

**- వినూత్న నిరసన తెలిపిన సిపిఎం నాయకులు**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి సిపిఎం నాయకులు వెళ్ళినప్పుడు మెట్ల మీద నుండి కిందకు దింపి దూరం ఉండి మాట్లాడాలి దగ్గరికి రావద్దు నాకు అనొద్దు అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అవమానకరంగా మాట్లాడి కించపరిచారని దానికి నిరసనగా కలెక్టరేట్ డోర్ కి వినతిపత్రం ఇచ్చామని సిపిఎం జిల్లా కార్యదర్శి K.చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెగ్యులర్గా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని ఇప్పటికే వాటిపై అనేకసార్లు ఆసుపత్రి మీద చర్యలు తీసుకుంటున్నామని చెప్తూనే మళ్లీ ఆస్పత్రులు రీఓపెన్ కావడం ఏందని ప్రశ్నించారు. ఆస్పత్రికి అండగా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. దీని విషయమై కలెక్టర్ గారికి వినతి పత్రం ఇద్దామంటే దగ్గరికి రావద్దు దూరం ఉండే మాట్లాడండి అని వివక్ష చూపినట్లు ఆయన ప్రవర్తించడం ప్రజావాణి కొచ్చే ప్రజల పట్ల ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కలెక్టర్ మీద విచారణకు ఆదేశించాలని కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా వెంటనే లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సాహం ఇస్తూ పరీక్షలు చేస్తున్న అన్ని ఆసుపత్రులపై విచారణలు జరిపి వెంటనే కఠిన చర్యలు తీసుకొని వారి యొక్క లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట గౌడ్ పాల్గొన్నారు.

## టపాసుల విక్రయం

**- జాగ్రత్తలు అనుమతుల అవసరం..**

**రాజంపేట సూర్య**



ప్రతి సంవత్సరము పండుగల కాలంలో టపాసుల వినియోగం సాధారణంగా పెరుగుతుంది. టపాసుల వినియోగం వల్ల చిన్నపిల్లలకు ఆకర్షణ ఉండేలా ఉన్నప్పటికీ, అతి జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. రాజంపేట మండల కేంద్రంలో అనుమతులు లేకుండా టపాసుల విక్రయం జరిగితే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. మండల అధికారులు, పోలీస్ శాఖ ఈ విషయాన్ని సీరియస్గా పరిగణిస్తున్నారు. మండలంలో గాని, మండల కేంద్రంలో గాని టపాసుల విక్రయ కేంద్రాలు నిర్వహించడానికి మొదట సబ్ డివిజన్ అధికారి అయిన డిఎస్పి నుంచి అనుమతులు తీసుకోవాలి.

**అనుమతుల అవసరం - చట్టపరమైన దృష్టి**

ప్రతి విక్రేత పర్మిషన్ తీసుకున్న తర్వాతే టపాసుల విక్రయాన్ని చేపట్టాలి. అనుమతులు పొందిన వారు మాత్రమే నిర్దిష్టమైన నియమాలను పాటిస్తూ టపాసుల విక్రయాన్ని నిర్వహించవచ్చు. అనుమతి తీసుకున్న వ్యక్తులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, టపాసులను ఇళ్లకు దూరంగా, భద్రతా చర్యలను పాటిస్తూ విక్రయించాలి. ఉదాహరణకు, నీరు, ఇసుక, మరియు ఆంటీ ఫైర్ ఎక్విప్మెంట్ లాంటివి అక్కడ సిద్ధంగా ఉంచడం అవసరం. టపాసుల గిడ్డంగులకు కూడా ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి ప్రత్యేక అనుమతులు అవసరం.

## బంద్ ప్రశాంతం

**సూర్య బీబీపేట్**

మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాలు సోమవారం నాడు హిందూ ఐక్యవేదిక పిలుపు మేరకు ప్రశాంతంగా బందు జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తరచూ హిందూ దేవుళ్ళ విగ్రహాల ధ్వంసాని ఖండిస్తూ, నిందితులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ బందుకు పిలుపు మేరకు సహకరించిన వ్యాపార, వాణిజ్య,విద్య సంస్థలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం హిందుల గుళ్ళ పై దాడి చేసినట్లయితే తగిన గట్టి చట్టాన్ని తయారుచేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూన్నం అని పేర్కొన్నరు.అన్ని గ్రామాలు తుజాల్పూర్ మల్కాపూర్ యడవరం జనగాం ఇస్సానగర్ ఉప్పరపల్లి కోనాపూర్ అన్ని గ్రామాలకు బందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

